# లాభంగా బళ్లోకి

మా బావగొప్ప జీనియస్ అంటే మేధావి సర్వరీ నించి గ్రాడ్యుయేట్ అయేవరకూ తప్పటం యెరగడు సరిగదా, లెక్కల్లోనూటికి నూటయిరవై మార్కులు వచ్చేవి, నాకు పట్టీ యిరవై వచ్చేవి.

అన్ని మార్కులెట్లా వస్తై? అని అడిగాను.

ఛాయిస్ యిస్తారు అంటే రెండులెక్కలు చేయకుండా వదిలేయచ్చు అని రెండు సులభమైన విస్తారు, అవికూడా అదేటైమ్‌లో పూర్తిచేస్తే అన్ని మార్కులూ కూడతారు అని నవ్వేవాడు. యెర్రనిచిగుళ్లు, తెల్లనిచళ్లూ కనిపించేవి.

హైస్కూల్ వదిలేలోపల డబుల్ ప్రమోషనిచ్చారు అని గర్వంగా చెప్పాడు నేను తప్పాను అదితెలిసినవ్వాడు. అంటే సహాధ్యాయికాస్తా సీనియరైనాడు.

అలాయెలా ప్రమోషనిచ్చారూ? అనడిగాను.

అన్ని సబ్జక్ట్సులో ఫస్ట్‌వస్తే, గేమ్స్‌లో ఫస్ట్‌వస్తే. స్కూల్ ఫస్ట్‌వస్తాడని అలా యిస్తారు, మళ్లా ఆహ్లాదకరంగా నవ్వితే, నేను తప్పానని నవ్వుతున్నట్టు అనిపించింది నాకు.

జీనియస్ బావా! నేను బడిమానేయాలిట హైస్కూల్ చదువన్నా పూర్తిచేయాలి, లెక్కలు చెపుతావా? అన్నాను.

“బళ్లోయేం చెప్పరు ఇంట్లోనే బాగా చదువుకోవచ్చు.”

నన్ను చదువుకోనివ్వరు పనితగిలిస్తారు సంబంధాలు చూస్తున్నారు. పని చేతకావాలిట.

బళ్లోనూ చదువుకోనివ్వరు. చదువు చెప్పరు రాజకీయా లెక్కువ, పక్షపాతముంటుంది. ఆశ్రయించుకు తిరగాలి ప్రెజెంట్స్ ఇవ్వాలి, పనిచెపితే చేసిపెట్టాలి అన్నాడా జీనియస్ యింటర్ విద్యార్థి.

నిన్నెవరు చేసుకుంటారూ? అనిగేలిచేస్తున్నారు అప్పుడే రెండు సంబంధాలు తప్పిపోయాయి అన్నాను దిగులుగా.

యెవరూ చేసుకోకపోతే నేచేసుకుంటాలే. అన్నాడు నవ్వుతాలుకి అంటున్నాడు అనుకున్నాను.

నీకూ, నీయీడుకి. ట్యూషన్ గూడాలేకుండా చదువు వచ్చేస్తున్నదనీ, యంపీసీలో సీటొచ్చిందనీ తలతిరిగి పోయి నట్టున్నది, జీనియస్‌బావా! మీఅమ్మ ఒప్పుకోదు నీకు తెలియ దేమే; అన్నాను.

పెళ్లి చేసుకునేదినేనా? మాఅమ్మా? అన్నాడు గొప్పగా

మీ అమ్మే అప్పుడే ఒక మేనగోడల్ని తన పెద్దకొడుక్కి పెళ్లిచేసుకుని యింటికి తెచ్చుకున్నది మీ అమ్మే దానికి మొగుడని నవ్వుతూ చెప్పుకుంటున్నారు. నువ్వు వినలేదేమో మనకి పురాణ వైరమున్నదిట లెక్కలు చెపుదూ కబుర్లుచెవుతున్నావు

అరోజున మాత్రం శ్రద్ధగా గంటసేపు చెప్పాడుగానీ, మళ్లా అందలేదు నేనుహైస్కూల్ చదువు గట్టెక్కలేకపోతే, మా జీనియస్ ఇంటర్లో డిస్ట్రిక్ట్ ఫస్ట్‌వచ్చాడు

మా పెద్దక్క మహావట్నంలో వున్నది తనకూతురు ఒంరిగా బడికి వెళ్ళరాదని, దానికి తోడుగా నేనూ వెళ్లాలనీ, నన్ను తీపికెళ్ళింది.

ఆరోజున అక్కకూతురు ఇందిర సైన్సు ప్రయోగం చేస్తున్నది లాబ్‌లోవున్నాది. ఇంకాబయటికి రాలేదు. ఆరోజున మాటీచర్ రాలేదు. శలవుపెట్టిందిట క్లాస్‌నించి యివతలికివచ్చి యిందిర కోసం వెయిట్ చేస్తున్నాను భోజనం యింటినించి రావాలి కారేజ్ మనిషింకారాలేదు గేటువేపు వెళ్ళిగేటు మీదచేతు లేసి చూస్తున్నాను.

మావూరి అబ్బాయి కనిపించి గేటువేపు వచ్చాడు. నిల బడ్డాడు. ఇక్కడ చదువుతున్నావా మీనా! అని మావూరి విశేషాలు చెపుతున్నాడు, మాజీనియస్‌బావ ఆర్థికయిబ్బందు లలోవుండి చదువు ఆపాల్సివచ్చిందిట. టైమ్‌వృధా కాకుండా టైప్‌షార్ట్‌హాండ్ మెకానిజమ్ క్లాసులకి అటెండౌతూ పరీక్షలకు తయారౌతున్నాడట.

నేను నవ్వాను యేమిటి అందులో వింత? మాజీనియస్‌కి చదువు పూర్తికేనే వస్తుంది, నెగ్గుతాడు డబ్బుయిబ్బందులూ తీరుతాయి. అస్తంతా వాళ్ళమ్మ పేరేవున్నది

వింతయేమిటంటే, మీజీనియస్ వెంట వోపిల్ల తిరుగు తున్నది నేనే తెలియజెప్పాను, దాన్ని వెంటేసుకు షికార్లకు సినిమాలకూ వెళ్ళకు మీఅమ్మ ఆపిల్లను చేసుకోనివ్వదు, నేర్పుగా వదగొడుతుంది అన్నాను!

అంటే వెర్రివాడల్లే యెందుకు చేసుకోనివ్వదూ? అనడిగాడు!

"తన మరొక మేనగోడల్ని నీకినిశ్చయించింది

యే మేనగోడలూ? అనడిగాడయోమయుంగా,

మా అమ్మకు పెద్దపిన్ని కామేశ్వరమ్మ వున్నది ఆమె మూడోకొడుకు మీఅమ్మకు తమ్ముడౌతాడు వారి కూతుర్ని నీ కిస్తామంటే చేసుకుంటానని మాటిచ్చింది, అని విశదీకరించాను

అదా? సంధ్యారాణి కాని దానికి పదోయేడే యెలా యిస్తారు ఇంకా యెనిమిదేళ్లు ఆగాలి ఇప్పుడేచేస్తే నేరమౌతుంది నాకు యీడుగాదే సంధ్య? అన్నాడడివిమనిషిలాగా

యీడుగాదు మీ అమ్మ చూస్తున్నది తల్లిదండ్రులకు యేకైక సంతానం తల్లి నగలూ, తండ్రి ఆస్తి అమ్మాయికే చెందుతాయి పిల్లచాలా యెరుపు,

యెరుపుకేం? అదనలాబడికే వెళ్ళటంలేదు క్లాసు యెగొట్టి యెక్కడో తిరుగుతున్నది.

యెక్కడ తిరిగినా నీకే అంటగట్టుతారు. అటుదుకే నీపెళ్లి వాయిదా పడుతున్నది సంధ్యారాణికి వయసొచ్చేదాకి సంబంధాలు తప్పిపోతూనే వుంటాయి చివరికి నువు మూడుముళ్లూ సంధ్యకేవెస్తావు అని కొక్కిరించి వచ్చేశా అన్నాడు మా వూరబ్బాయి.

యెమ్మెస్సీచదివి యూనివర్సిటీ ఫస్టువచ్చాడు జీనియస్ మెయిన్ గణితం ం సెర్చికి వుపకారవేతనం వచ్చింది. అలాగ్గా మూడేళ్లు పరిశోధనచేసి డాక్టరేట్‌కి అర్హుడనిపించుకున్నాడు. ఉద్యోగమూవచ్చింది. లెక్చరర్‌తో అయినాడు జీనియస్.

సంకటం యెక్కడ వచ్చిందంటే మరొక రిపెర్చ్ స్కాలర్‌తోవచ్చింది ఆఅమ్మాయి మరో యూనివర్సిటీ నించివచ్చింది పరిశోధనచేయటానికి. అమ్మాయి రూపసి స్నేహశీలి. ఆ

అమ్మాయికి పరిశోధన చేయించటానికి గైడ్‌గా వుండటంతో వ్యాసఘట్టం మొదలైంది దాటటమెట్లా?!!

మనం పెళ్ళి చేసుకునే వీలుండదు శశీ! మా ఆస్తంతా మా అమ్మ పేరవున్నది మళ్ళా అందులో తగాయిదాలూ నాకో పిల్లను అంటగడ్తానని మాటిచ్చిందట నువ్వు తరుచూ నన్ను చూడరాకు అలా అలవాటు చేయకు నాకు నువ్వురాని రోజున మతిపోతుంది ఈపాటికి రావాలే ఇ ఇవాళ రావాలే అని టైమ్ చూస్తూవుంటా యెప్పుడన్నా వచ్చి తెలియనివన్నీ అడుగు చెపుతా అయిపోవచ్చిందిగా అన్నాడు జీనియస్.

వాస్తవగా సినిమాహాలులో వున్నారు ఇంకా ఆట మొదలెట్ట లేదు రాబోయే చిత్రాలూ ప్రకటనలూ పరుగెత్తుకున్నాయి తెర మీద యేదో స గీతం వినబడుతున్నది.

పెళ్లి సంగతెత్తను అని వాగ్దానం చేస్తానను కోండి రావచ్చా రానిస్తారా ఇంకా థీసిస్ వ్రాయాలి టైప్ చేయించాలి మీరు దిద్దాలి ఉపకారవేతన ఆగిపోయింది జాబ్ కోవం చూస్తున్నా మీరు జాబ్‌లో వున్నారుగా చ యువడతారేం? అన్నది సాంత్వనంగా,

నిజమే అనుకున్నాడు జీనియస్.

ఆజీనియస్‌కి శశి నిరపాయకరంగా కనబడింది, ఇది కొనబెట్టు అదికొనిబెట్టు అని అడగదు మగబిడ్డగదూ తానే పార్కర్ పెన్ కొని బహుకరించాడు థాంక్స్ చెప్పటమేగాక బాల్‌పాయింట్‌తో అతని పేరు, యింపోజిషనల్లే వాస్తూ ఆహ్లాదకరంగామాట్లాడింది దానితోనే థీసిస్ వ్రాసింది,

పిక్నిక్కి వెళ్లారు ఎక్స్కర్షన్స్కి వెళ్లారు శశి తనగైడ్ని వన యింటికీ తీసికెళ్ళి పరిచయం చేసింది ప్రేమగా గౌరవంగా చూసి మంచి భోజనం పెట్టారు శశితోడబుట్టినవారంతా అంద మైనవారే.

శశివెళ్ళిపోతూ తాను ప్రెగ్నెంట్ అని చెప్పింది,

నేను నీకు మొదటే చెప్పానే నీదేతప్పు శశీ మరీ చన వుగా తిరగావు యేజాగ్రతలూ తిసుకోలేదన్నమాట అన్నాడు. కలవరపడలేదు,

నామాట విం పుకున్నానే యేమీ డిమాండ్ చేయలేదు నాకుజాబ్ వచ్చింది పోతున్నా నేను గుర్తుంటేరండి. అని తీయగానవ్వి వెళ్లిపోయింది శశి.

జీనియస్ ఒంటరితనంవల్ల బాధపడకుండా వో ఫ్రెండ్ అందాడు చిన్ననాటి సహాధ్యాయే మెడిసిన్ చదివాడు. ఆనరరీ హెల్తాఫీసరూ. ప్రైవేట్ ప్రాక్టీషన రూను భార్యా అమెరికాలో జాబ్ చేస్తూవున్నది వస్తూపోతూ వుంటుంది. డాక్టర్ రఘునాథ్ తనవారిమధ్యేవున్నాడు జీనియస్ నిరంజన్ పెళ్లి చేసుకో బోతున్నాడనివిన్నాడు నిరంజనే చెప్పాడు వివరాలు.

ఆపిల్ల నెల్లాచేసుకుంటావు నిరంజన్. సంధ్యారాణికి టి.బి. నేనే ట్రీట్ మెంట్ యిస్తున్నా. ఛెస్టడిసీజెస్ పై ద్యుడినిగదూ, ఇంకాజబ్బుపేరు చెప్పలేదనుకో లంగ్లో యిన్ఫెక్షన్ వచ్చిం దని చెప్పాను అన్నాడు రఘు.

కొత్తగా రీడరైన జీనియస్ నిరంజన్ అయోమయంగా చూశాడు అది అరేంజ్డ్ మారేజ్ రఘునాథ్ జాబ్ వదిలి పారి పోలేనుగదా.

నేను ప్రియత్నించి ఆపేయనా?

ప్రయత్నించు కాని ఆపలేవేమో మాఅమ్మ దే అ ఆలోచన వద్దనే స్థితిలో లేను.

నీకు వేరేచోట ఫామిలీ వున్నదని చెప్పకుంటారేం? అనడిగాడు డాక్టర్.

ఉన్నమాట నిజమే. కాని నన్ను యేవిధంగానూ. యిబ్బంది పెట్టననీ, తన మానాన తానుంటాననీ శశే చెప్పింది రిసెర్చ్ చేసుకునేందుక వస్తే గైడ్‌గావున్నప్పుడు యెంకరేజ్ చేసింది నేనేమీదాచలేదు అంతా చెప్పాను విన్నది గాదు అని మధురస్మృతులు గుర్తువచ్చి నవ్వాడు జీనియని నిరంజన్ నాకు లాభసాటిగా కనిపించింది బాదర బందీవుండదు బాధ్యత లుండవు వాళ్లవాళ్లవద్దే ఉన్నాది సంఘంలో యెలా నెగ్గుకొస్తున్నారో నేను విచారించలేదు. నేనల్లా ప్రేమించుకోటమే అనుకున్నాను అని నవ్వాడు జీనియస్ నిరంజన్.

బాగానే లాభపాటిగానే వుందనుకుందాము ఇప్పుడు నువ్వు పెళ్లాడబోయే అమ్మాయికి యిదేజబ్బువస్తే, మొదట్లోనే కనిబెట్టిడాక్టర్ డాక్రిపాటి నయంచేశాడుట ఆయన విదేశం వెళ్ళిపోయాడు ఈ అమ్మాయికి మరోచోటనేఅదేజబ్బు వచ్చింది. నేనునయం చేసినా మళ్లా రావచ్చునేమోనని నీకు నిజం చెపుతున్నా బలహీనంగా వుంటుంది, మందుల ప్రభావంతో లైఫ్ లీడ్ చేస్తున్న అమ్మాయి నెలా పెళ్లాడుతా బిడ్డలకూ రావచ్చు. అని విచారంగా అన్నాడు డాక్టర్ రఘునాథ్.

పెళ్లికూతురు సంధ్యారాణి పెళ్లికి తయారు కాలేకపోయింది జ్వరం వస్తున్నది హాస్పటల్లో యింపేషంట్‌గావున్నది నయమౌతుంది నయమయాక చేయచ్చు అన్నారు డాక్టర్లు నిరంజన్ వెళ్లి చూసి పూరడింపుగా మాట్లాడి వచ్చేవాడు.

నిరంజ తల్లికి యేబాధాలేదు. ఆదుర్దాలేదు. భయమూ లేదు వైద్యఖర్చులన్నీ పెళ్లికూతురు తల్లి దండ్రులవే అని చూసింది.

నిరంజ ఒంటరితనం వల్ల, వికలమై, శశి గుర్తువచ్చేది. బాగా ఆలోచించి పోనిశ్చయానికి వచ్చే వోపికాలేదు. టైమూ లేదు పరిశోధనచేసేవారికి గైడ్‌గా వుండటంతో సరిపోతున్నది. విసుగేస్తున్నది తల్లియేమో మొదటికోడుకు దగ్గరకి ముంబాయి వెళ్ళింది తనకువంటరాదు.

ఒకరోజున ప్రొఫెసరొకాయన విదేశం వెళ్తుంటే సెండాఫ్ యివ్వాలని విమానాశ్రయానికి వెళ్లాడు.

హాలంతా ప్రయాణీకులతో కిటకిటలాడుతున్నది కుర్చీలు నిండిపోయాయి. చాలామంది నిలబడి యిటూ అటూ తిరుగుతున్నారు.

నిరంజన్ నీస్టూడెంట్‌కి పి హెచ్ డి యివ్వమన్నారుట అప్పుడే నలుగురికి గైడ్‌గావుండి పి హెచ్‌డి యిప్పించగలిగావే నీకు తెలియదేమో, నువ్వు వినలేదేమో, నువ్వు గైడ్‌గావుండి థీసిస్ పెట్టించిన స్టూడెంట్‌కి తప్పక డాక్టరేట్ వస్తుందని పేరు

తెచ్చుకున్నావు కంగాౢచులేషన్స్ ప్రొఫెసరువి కాబోతున్నావు అని సంతోషంగా అన్నాడు లెక్చరర్ చంద్రశేఖర్.

కాని నిరంజన్‌కి అవేమీ ఆనందమివ్వలేదు ఆజనంలో శశి బాబ్‌జుట్టూ పమిటా కనబడుతూ మాయమౌతూవున్నాయి ఓపిల్లవాడు వేలుపట్టుకు కూడా వున్నాడు.

యెలాగైతేనేం కంగ్రాట్స్ చెప్పిన చంద్రశేఖర్ వెళ్ళిపోయాడు, నిరంజన్ శశికోసం చూస్తున్నాడు. ప్లేన్ వచ్చింది ప్రయాణీలు నిలబడివున్నారు వచ్చినవారు లోపిలికివస్తున్నారు గ్రీట్ చేసేవారూ కుర్చీలలోంచి లేచినవారు.

అరగంటకి జనం వల్చబడ్డారు. సామాను అందుకునేవారు అందుకుంటున్నారు.

శశిని చేరగలిగాడు నిరంజన్ శశి మధురంగా నవ్వుతూ అడిగింది.

మీఫ్రైయాన్సీకి పెళ్ళీడురాలేదూ కూడారాలేదూ ఒక్కరే వచ్చారేం?

సరిగ్గా పెళ్ళినాటికి హావ్పల్లో వున్నది వధువు నువ్వు నాతోరా ఇంట్లోయెవరూలేరు ఒక్కడినీవుండలేక పోతున్నానాకు క్వార్టర్సుయిస్తారు, దాన్లోవుందాము అనిపిల్లవాడిని పలకరించి వెంటబెట్టుకెళ్ళి కోలాతాగించి బిస్కట్‌పాక్యెట్ కొని చేతికిచ్చి శశివద్దకు వచ్చాడు.

యెందు కొచ్చావు యెయిర్ పోర్టుకి,

మా అక్కా బావారావాలి అది వాళ్ళప్లేస్ కాదేమో జాబ్‌లోవున్నావా?

వున్నాను అవుళ్లో వబ్ టెంపొరరీయే. అయిపోయింది ఇక్కడ ఆడపిల్లల కాలేజీలో లెక్చరర్‌గా చేరాను అక్క యిక్క డున్నది వాళ్ళింటికి వచ్చా పదిరోజులే అయింది వాళ్లు పెళ్లి చూపులకు వెళ్లారు. హైదరాబాదు ఇవాళరావాలి,

నిరంజన్ శశితోనూ పిల్లవాడితోను గృహస్తుగా చెప్పుకో బడుతూ క్వార్టర్సులో ఉన్నాడు ఇబ్బందులేంరావు అను కున్నాడు కాని రోజులు గడిచిపోతుంటే పుట్టలో పాములల్లే దూరమూ, దగ్గరా అనే తేడాలేకుండా చుట్టాలు బైటికొచ్చారు. శశి నసపెట్టెదీగాదు నిరసనా చూపలేదు మర్యాదలు జరుగు తున్నకొద్దీ, బంధువుల రాకపోకలు యెక్కువైనై మొహమాట పడకుండా నిరంజనాన్ని వాడుకుంటున్నారు.

నిరంజన్ డాక్టర్స్నేహితుడు రఘునాధ్ యూనివర్శిటీ డాక్టరుగా. కాంట్రాక్టు పద్ధతిమీద జాయినైనాడు. నిరంజనాన్ని చూడవచ్చాడు.

ఇద్దరూ టీ తీసుకుంటున్నారు.

సంధ్యారాణికి నేను చెప్పినట్టే అయింది, నిరంజన్‌ నయమైందిగాని మరోచోట తేలింది, ఈమాటు స్పెషలిష్టు డాక్టరమ్మ ట్రీట్‌మెంట్ యిస్తున్నది.

మీరు రకరకాల ధెరపీలు అప్లైచేశారు ఆ అమ్మాయి గర్భ కోశం దెబ్బతిన్నదా ధెరపీలతో పెళ్ళి పెరెత్తకండి కన్నబిడ్డ గదూ. ముద్దుగా చూసుకోండి అంతే. అని దయతో పూరడింపుగా అన్నదిట.

అలాయెలా డాక్టర్? వేడుకకైనా చేయాలి పెళ్ళి చేశాము అనన్నా తృప్తి గలగాలి లేకపోతే విచారం మిగులుతుంది. అన్నారుట తల్లిదండ్రులు.

మీ యిష్టం చెప్పాలి చెప్పాను అన్నదిట డాక్టరమ్మ అలా వివరం చెప్పినవ్వుతూ అడిగాడు డాక్టర్ రఘునాథ్ ఇప్పుడ గూడా మీ అమ్మ సంధ్యారాణినే కోడలుగా తెచ్చుకోవాలనే ఉద్దేశంలో వున్నారా?

నీకిప్పుడు లాభసాటిగా ఉన్నదా? ఆరోగ్యమూ అందమూ జాబ్ వున్న అమ్మాయి వచ్చింది. ఇల్లుమానేజూ చేస్తున్నది. విచారమూ నవ్వూకలిపి జవాబిచ్చాడు నిరంజన్.

యేల లాభం పైకి కనబడింది నీకురఘూ! వాళ్ళ అక్కబావా బదిలీ అయి హైదరాబాద్ వెళ్ళిపోయారు నేను ఒకబావ మరిదికి హామీ వుండాల్సి వచ్చింది వాడురాకబోతే లక్ష రూపాయలు వదులుకోవాలి, ఇంట్లోయెప్పుడు బంధువులే, వరవయే ఆడవాళ్లు వస్తే మరీ యిబ్బంది మీదబడుతూవుంటారు తమసు పెళ్లాడమంటారు, అది సరసంట బంధువుల పిల్లలు యేమేమి కావాలో అవన్నీ అడిగి స్వేచ్ఛగా కొనిపించుకుని వెళ్తారు పెళ్లిచేసుకుని హానిమూన్‌కి వచ్చామంటే పార్టీయిచ్చి

బట్టలు పెట్టాలి యాత్ర చేయాలంటే డబ్బు అందించాలి శశి అనుకూలంగావున్నట్టు కనబడుతూనే నాచేత చాలా వేయిస్తున్నది కాంపెన్సేషన్ కింద యివన్నీ చేయిస్తున్నదేమోనని పిస్తున్నది! అన్నాడు విచారంగా. డాక్టర్ రఘు నవ్వాడు టీ తాగటమైంది!

బెల్లమున్నచోట చీమలు చేరుతాయి నిరంజన్ ప్రొఫెసరువైనావు మెత్తమెత్తగా వుంటావు తప్పించుకు పోవాలనుంటే మార్గమున్నాది మిత్రమా మీఅమ్మ ఆశయం నెరవేర్చ పంధ్యారాణి వద్దవుండు వాళ్లు వైద్యానికి వెనుదీయరుగానీ, మనుషులను రానివ్వరు, చనవివ్వరు అని లేచాడు డాక్టర్ రఘు.

జీనియస్ నిరంజన్ నవ్వలేక పోయాడు.

•)•(•